క్లుప్తంగా

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హిరమండలం: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం చేయడం తగదని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. బాబుకు వత్తాసు పలికే టీవీ చానళ్లే గతంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో రైతుల భూములకు భద్రత ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశ పెట్టిందన్నారు. సుమారు 35 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించిందన్నారు. 28 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులను కల్పించినట్లు పేర్కొన్నారు. పేదలకు భూమిలిచ్చింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం ద్వారా భూస్వాములు నష్టపోతారని ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇటువంటి దుష్ప్రచారాలు చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు కృష్ణారావు, చెక్క బాలకృష్ణ, కె.మాధవరెడ్డి, కె.అప్పలస్వామి, వాకాడ లక్ష్మీనారాయణ, ప్రసాద్‌కుమార్ మహాపాత్రో పాల్గొన్నారు.

ఏళ్ల నాటి కల.. నెరవేరిన వేళ


కాగువాడ-రొమదల వంతెన

- రూ.7 కోట్లతో కాగువాడ-రొమదల గ్రామాల మధ్య మహేంద్రతనయ నదిపై వంతెన నిర్మాణం
- రూ.1.58 కోట్లతో బీటీ రోడ్డు ఏర్పాటు
- నెరవేరిన 27 గ్రామాల ప్రజల చిరకాల కోరిక
- సుమారు 15 గిరిజన గ్రామాలకు ఎంతో ప్రయోజనం
- పంట పొలాలకు వెళ్లేందుకు తప్పిన ఇబ్బందులు
- జగనన్న పాలనలో నిలిచిన శాశ్వత అభివృద్ధి


వంతెన నుంచి రొమదలకు బీటీ రోడ్డు నిర్మాణం

అభివృద్ధి పథం సంక్షేమ రథం

పాతపట్నం: ఆ ప్రాంత వాసుల చిరకాల కోరిక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తీరింది. ఎన్నో ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులు తీరాయి. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషి ఫలించింది. మండలంలోని కాగువాడ-రొమదల గ్రామాల మధ్య మహేంద్రతనయ నదిపై రూ.6.95 కోట్లతో వంతెన నిర్మాణాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పది నెలల్లో పూర్తి చేసింది. వంతెన నిర్మాణంతో పాటు రూ.1.58 కోట్లతో సుమారు రెండు కిలో మీటర్ల మేర బీటీ రహదారి నిర్మాణం కూడా చేపట్టారు. వంతెన, బీటీ రోడ్డు నిర్మాణాలు పూర్తి కావడంతో 27 గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగనన్న పాలనలో శాశ్వత అభివృద్ధి జరిగిందని ఆనందంగా చెబుతున్నారు.

కష్టాలు తొలిగాయి



కాగువాడ-రొమదల మధ్య నదిపై వంతెన నిర్మాణం కావడంతో 27 గ్రామాల ప్రజలకు, ప్రయాణికులు కష్టాలు తొలిగిపోయాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురు చేశాం, ఇప్పటికి మండల కేంద్రానికి మన రాష్ట్రం మీదుగా రహదారి ఏర్పడింది. గతంలో విద్యార్థులు చదువుకోవడానికి నది దాటి ఎన్నో ఇబ్బందులు పడేవారు.

– మిరియబెల్లి ఈశ్వరరావు, రొమదల గ్రామం, పాతపట్నం మండలం

రైతులకు ఎంతో ఉపయోగం



కాగువాడ, కొరసవాడ, బూరగంతోపాటు మరో నాలుగు గ్రామాల రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి వంతెన ఎంతో ఉపయోగపడుతుంది. గతంలో వ్యవసాయం చేయలంటే పాతపట్నం, పర్లాకిమిడి మీదుగా నది అవతలకు వెళ్లి వ్యవసాయం చేయాల్సి వచ్చేది. వ్యవసాయం చేయాలంటే ఒక రోజు వెళ్లి రావడానికి సరిపోయేది. వంతెన నిర్మాణం వల్ల కష్టాలు తొలగాయి.

– గణపతి కృష్ణ, రైతు, కాగువాడ గ్రామం, పాతపట్నం మండలం

దూరం తగ్గింది



కాగువాడ-రొమదల నదిపై వంతెన లేకపోవడంతో ఒడిశా రాష్ట్రం మీదుగా మండల కేంద్రానికి రావాలంటే నానా ఇబ్బందులు పడేవాళ్లాం. వంతెన నిర్మాణం కావడంతో మండల కేంద్రానికి 15 నిమిషాల్లో వస్తున్నాం. గతంలో ఒడిశా మీదుగా రావాలంటే ఒక పూట సమయం పట్టేది. ఈ వంతెన 15 గిరిజన గ్రామాలకు ఎంతో ఉపయోగంగా ఉంది.

– సవర సుక్కు, కొమ్మలగూడ, పాతపట్నం మండలం

సీఎం జగన్‌ను కలిసిన నాయకులు




ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్ఛాపురం పట్టణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విచ్చేశారు. సీఎం జగన్‌ను పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిశీలికుడు చింతాడ రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక


వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న రెడ్డి శ్రావణ్

పాతపట్నం: హిరమండలం మండలంలోని ధనుపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు శ్రావణ్ సమక్షంలో మంగళవారం చేరారు. ధనుపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు మామిడి గంగాధర్, మామిడి భగవాన్, మండల నారాయణరావు, అంగూరు గోవిందరావుతోపాటు పది కుటుంబాలవారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై చేరామని తెలిపారు.

రానున్న సార్వత్రి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దారపు యతీశ్వరరావు, గులివిందల తిరుపతిరావు, సవిరిగాన ప్రదీప్, ఏనుగుతల సూర్యం, చింతాడ త్రినాథరావు, బెనియా వెంకటరమణ, మద్ది నారాయణరావు, శాంతరాం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుది ఓర్వలేనితనం



- ప్రజలకు మంచి జరిగితే సహించలేరు..
- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట:

ఐదేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందకుండా చంద్రబాబు అడ్డుకున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు మంచి జరిగితే సహించలేని మనిషిగా చంద్రబాబు మారిపోయారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. 2019 ఎన్నికలు మూడు రోజులు ఉన్నాయంటే పసుపు, కుంకుమ పేరుతో మహిళల ఖాతాల్లో రూ.10వేలు జమచేసిన చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. రెండు నెలలుగా పింఛన్ డబ్బులు అందుకునేందుకు అవ్వాతాతలు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. ఇదంతా చంద్రబాబు కుట్రలో భాగమే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు విద్యా దీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు విడుదల కానీయకుండా చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. రైతులకు రాయితీపై విత్తనాలు కూడా ప్రభుత్వం సరఫరా చేయనీయకుండా అడ్డుకుంటున్నారని, ఇంత దుర్మార్గమైన ప్రతిపక్షం ఎక్కడా లేదన్నారు.

ప్రజలకు మంచి చేస్తే చూడలేని ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు మిగిలిపోతారన్నారు. ఐదేళ్ల నుంచి కొనసాగిస్తూ వచ్చిన పథకాలు నిలిపివేలయాని ఎన్నిక సంఘానికి చంద్రబాబు ఎందుకు ఫిర్యాదు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని మూడు పోలింగ్ బూత్‌లలో 140 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

ఇంతవరకు పీఓలు, ఏపీఓలు 703 మంది, ఓపీఓలు 1,456 మంది, ఇతరులు 377 మంది, మైక్రో అబ్జర్వర్లు 41 మంది, మాజీ సైనికులు 13 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారని, నియోజకవర్గంలో మొత్తం 2,590 మంది బ్యాలెట్ ఓటు వేశారని ఆర్వో మండల అప్పారావు తెలిపారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించండి


పొందూరు: ధర్మపురంలో డ్యాన్స్ వేస్తున్న కార్యకర్తలు

ప్రచార పర్వం

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీని ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి ప్రజలను కోరారు. పొందూరు మండలంలోని పలు గ్రామాల్లో స్పీకర్, మెళియాపుట్టి మండలంలోని పలు పంచాయతీల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పాతటప్నం, ఆమదాలవలస నియోజకవర్గాల్లోన్ని అన్ని మండలాల్లోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


పొందూరు: తోలాపిలో రోడ్ షో నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం


పొందూరు: తోలాపిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహిళలు


పాతపట్నం: కాపుగోపాలపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్


మెళియాపుట్టి: పట్టుపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పాతపట్నం: పాతపట్నంలోని పిల్లివీధిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు జానకమ్మ


పాతపట్నం: కొరసవాడలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ తాతయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సుగుణ


మెళియాపుట్టి: పట్టుపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ


ఆమదాలవలస రూరల్: నిమ్మతొర్లాడలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కోట గోవిందరావు, కోట రమణ


ఎల్.ఎన్.పేట: వంశధార పునరావాస కాలనీలో మేం సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బలగ గోవిందరావు


హిరమండలం: హిరమండలంలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కొత్తూరు: మాకవరంలో మేనిఫెస్టోను ఇంటింటికీ వెళ్ల అందజేస్తున్న గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు


కొత్తూరు: నేతాజీనగర్ కాలనీలో మేనిఫెస్టో అందజేస్తున్న జిల్లా వ్యవసాయ జసలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు


కొత్తూరు: బలదలో గడపగడపకూ వెళ్ల మేనిఫెస్టో అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు


మెళియాపుట్టి: మెళియాపుట్టిలోని రాజావీధిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస:

పట్టణ ప్రజలకు బుధవారం తాగునీరు అందించేందుకు అంతరాం ఏర్పడనుందని మున్సిపల్ కమిషనర్ జి.రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కుళాయిలకు సంబంధించిన ప్రధాన పైపు లైన్ వంశధార నదిలో అల్మాజీ పేట వద్ద, నాగావళి నదిలో ఇన్‌ఫిల్టరేషన్ బావులలో పూడిక తీతలు, అకాల వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం వల్ల నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.